



# రచయిత కథ — గోపీకృష్ణ —

అదో రచయిత(త్రు)ల కుటుంబం.

ఆ ఇంటి పెద్ద రామ్మూర్తి పంతులు—పెద్ద రచయిత.

వాళ్ళావిడ కల్యాణి, కూతురు సంధ్య — ఇద్దరూ రచయిత్రులు—లబ్ధ ప్రతిష్ఠులు!

మిగిలిన ఇద్దరబ్బాయిలూ కూడా రచయితలై తెలుగు దేశాన్ని ఉర్రూతలూగిస్తుంటే చూసి ఆనందించాలని ఆయన కోరిక...

కానీ వాళ్ళిద్దరూ మాత్రం ఆయన కోర్కెను తీర్చేలా లేరని నేనెప్పుడనేకాదు, తెలిసిన వారెవ్వరడిగినా చెప్తారు.

అయినా ఈ నిశ్చయాని కొచ్చేశా డీమధ్య. అంతే.

అప్పట్నించీ బెక్కో... సారీ... స్మాక్ల పెశాలు సరిగా చెప్పలేక పోతున్నాడు కూడా.

ఒకటే దిగులు, కొడుకుల నెలా రచయితలుగా చెయ్యాలా అని.

"తెలుగు దేశమో పెద్ద రచనా కర్మాగారం, ఈ దేశంలో కలం పుచ్చుకోని వాడిదే తప్పు... ఒకవేళ పుచ్చుకుని నాలుగ్గీతలు గీశాడో ఎక్కడెక్కడ అచ్చు గాకపోవు, ఎర్రడబ్బాలో పడేస్తూంటే. ఆఫ్‌కోర్స్, వేతాళుడు పుట్టింటికి చేరినట్టు మన కవరు తిరిగొచ్చేస్తూండొచ్చు...కొత్త స్టాంపు అంటించి దేశం మీదకు మళ్ళా వదిలెయ్యడమే, కాస్త డైరెక్షన్ మార్చి. గుడ్డోడు నాల్రాళ్ళేస్తే ఏదో రాయి తగలక పోదన్నట్టు ఏ పత్రికోళ్ళో దానికి బహుమతిచ్చినా ఇవ్వచ్చు" అంటూ రామ్మూర్తి ఎందరికో ప్రోత్సాహమిస్తుంటాడు. ఆయన వెలిబుచ్చిన పై భావాలు నూటికి నూరుపాళ్ళా నిజం. ఇంత ఖచ్చితంగా ఎందుకు చెబుతున్నానంటే, ఆయన ఒక 'పెద్ద' రచయిత కాబట్టి, ఆయన రచనల్లో వెలిబుచ్చిన భావాలకు తెలుగు దేశం ఓహో అని హారతులు పట్టింది కాబట్టీను.

ఎందరికో ప్రోత్సాహమిస్తానని ఆయనగా చెప్పుకుంటాడు. నిజమో, అబద్ధమో నాకు తెలియదు. గానీ, 'అంతా ఉత్తిదే' అని చాలామంది చెప్పగా మాత్రం విన్నాను.

కానీ కొడుకుల విషయంలో ఆయన నిజాయితీని శంకిస్తామా చెప్పండి? పెద్ద కొడుకు మారుతిగాని, చిన్నకొడుకు శేఖరుగానీ కథ కాకపోయె, కథానిక కాకపోయె కనీసం 'మినీ కథ' అన్నా రాయక పోవడం, పైగా ఆంధ్రదేశం ఒక పెద్ద రచయిత సంతానమై ఉండి కూడా రాయకపోవడం, అందు కాయన నిరంతరం బాధపడడం సబబేనని అందరూ ఒప్పుకోక తప్పదు. నాటి పబ్లిక్ హాలీడేని సద్వినియోగం చేసేందుకు 'ప్లాట్లు' ఏమైనా దొరుకుతాయేమోనని బుర్రలో వత్తులు వేసుకుని వెదక సాగాడు. ఆలోచనా తరంగాలలో కొడుకులు గుర్తొచ్చేసరికి ఆలోచనలు




గవర్న్‌మెంట్ సోప్ ఫ్యాక్టరీ, బెంగుళూరు వారి నాణ్యమైన ఉత్పాదన. మార్కెట్ చేయువారు: మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు

మరి ముందుకు సాగలేదు.

ఆరోజొచ్చిన పోస్టు చూస్తుంటే ఆయన బాధ మరీ పెరిగిపోయింది. ఒక రెండు పత్రికలు ఆయన కథలు ప్రచురణకు స్వీకరిస్తున్నట్టూ, మరోచోటి నుండి ప్రచురింపబడిన కథకు పారితోషికమూ వచ్చాయి. ఎన్నో పత్రికలు ప్రత్యేకంగా పంపిన అభిమానుల ఉత్తరాలు విడిగా ఉన్నాయ్.

అన్నీ చూసుకుని ఏంతగా బాధపడ్డాడు.

తన కొడుకులు ఈ స్థితి కొచ్చేదెప్పుడు? అసలొస్తారా?

రామ్మూర్తి తనకంటూ ఒక ''ఇమేజ' సృష్టించుకున్నాడు. రచయితగా ఏనాడో వెల్ సెటిల్డ్. భార్యా, కూతురూ శక్తివంచన లేకుండా ''సాహిత్య సేవ'' చేస్తున్నారు. వాళ్ళ గురించి తనకే బాధా లేదు. కొడుకులే. చిన్నాడంటే ఇంకా చదువులో ఉన్నాడు. పెద్దాడికేం రోగం, ఎమ్. ఎ. పాసై ఏడాదిగా ఇంట్లో కూర్చోకపోతే ఎన్ని రచనలు చేయవచ్చు?! తనయితే తన పద్నాలుగో ఏటనే రచనలు చేశాడు. ఇరవై అయిదొచ్చేసరికి తన పేరు పాఠకులకు...

''కంగ్రాట్స్...''

బాంబు పడ్డట్టు ఉలిక్కిపడ్డాడు కేక విని.

వణుకుతున్న చేతులతో పత్రికం చేసి అందుకున్నాడు.

చదివి విస్తృగా నవ్వుకున్నాడు.

''కలా...''

''అబ్బ! డిస్టర్బ్ చెయ్యకండి, మంచి మూడ్‌లో ఉన్నాను...'' లోపల్నించి సమాధానం వచ్చింది.

''ఏదో రాస్తోంది, డాడీ. ఏం?'' అంటూ కూతురు సంధ్య వంటింట్లోంచి తడిచేతుల్ని పైట చెరుగుకు తుడుచుకుంటూ.

''నా నవల 'స్వీట్ సిక్స్‌టీ'కి ఫస్ట్ ప్రయిజు వొచ్చిందమ్మా టెలిగ్రామొచ్చింది.''

''హౌ స్వీట్—డాడీ!'' ఉత్సాహంగా లోపలికి పరుగెత్తుకెళ్ళి తల్లికి చెప్పింది.

కల్యాణికూడా వెంటనే వచ్చి భర్త నభినందించింది (మూడ్ చెడగొట్టుకున్నా సరే!)

''సరే, అదేమిటో పూర్తి చెయ్యి.'' భార్యకు కర్తవ్యం గుర్తుచేసి మళ్ళీ పడక్కుర్చీలో వాలాడు.

కొన్ని కొన్ని అనుభవాలను పంచుకోవడం బాధ్యతగా తోస్తుంది. ఆలవాటైపోయిన వేశ్యకు సృష్టికార్యంలోని మాధుర్యం ఏమాత్రం తెలియనట్టు రామ్మూర్తి కూడా రచన ప్రచురింపబడుతుందనే ఆనందం ఏమాత్రం లేకుండా నిర్వికారంగా ఉన్నాడు.

నిరాసంమీద వేసిన చేతిలో దీనా...నా రచనలు ప్రచురించకేం చేస్తారన్నట్టు! పడక్కుర్చీలో నెమ్మదిగా వూగుతూ నిరాసం పెరిగేయసాగాడు...

•   •   •

బహుమతి పొందిన నవల 'స్వీట్ సిక్స్‌టీ' సీరియల్‌గా ప్రారంభమైంది.

ప్రారంభంలోనే పాఠకుల నాకట్టుకుంది.

సీరియల్‌ని ఆకాశాని కెత్తుతూ ప్రతివారం విరివిగా అభిమానుల పత్రికలో ఉత్తరాలు కుప్ప తెప్పలుగా వస్తున్నాయి. కాని, సీరియల్ వడిచే కొద్దీ రామ్మూర్తిమీద స్కూల్లో కారాలు మిరియాలూ నూరసాగారు. ఆ నవలంతా ఓ విద్యానిధానంలోని లోపాల ఎత్తి చూపేదిగా ఉంది. విషయం మంచిదే. అంతే, పేరుపెట్టి చూపకపోయినా, అడుగడుగునా ఆ వూరు, ఆ పరిసరాలు, ఆ వాతావరణం, ఆ స్కూలే చిత్రించాడు రామ్మూర్తి నవలంతా. ఆ స్కూల్లోని నగ్న రాజకీయాలన్నీ, కులతత్వ కలుషిత వాతావరణాన్ని కథానుగుణంగా వాడుకున్నాడు. అసలే అది ఒక లక్షాధికార్ల ప్రపంచంలో ఉన్న ప్రయివేటు స్కూలు. తమ బ్రతుకు లేపో రచ్చకీడ్చినట్టు అందరూ బాధపడిపోసాగారు. ఇక కరస్పాండెంటు కైతే ఈ విషయం ఒళ్ళు మండించేసింది. రామ్మూర్తిని కోర్టు కీడ్చి తేల్చుకుందామనుకున్నారు.



దబ్బాల్!

రామ్మూర్తికి గుండె తీసిపోయింది.

మేనేజిమెంటును, హెడ్మాష్టర్ను నచ్చచెప్పి అది తమ హైస్కూలు నుద్దేశించినదికాదని ఒప్పించాడు. బయటకొచ్చి లెంపలేసుకున్నాడు.

ఏదో కథలకొచ్చే పారితోషికాలు పక్క ఆదాయంగా బాగానే ఉంటాయి గానీ, ఉన్న ఉద్యోగం వూడితే ఎల్లకాలం రచనల మీదే తినగలమా? అయినా కొత్త నీరొచ్చి పాత నీరు కొట్టుకుపోదని గారంటీ ఏమిటి?

అందుకనే, ఒళ్ళుండగానే ఇల్లు చక్కదిద్దుకోమని సినీ తారల సూక్తి.

''హమ్మయ్య'' అనుకుని గుండెమీద చెయ్యేసుకుని కాలం గడపసాగాడు. సీరియల్ ఎప్పుడు పూర్తవుతుందిరా దేవుడా అని ఎదురు చూడసాగాడు.

గొడవ జరిగిన్నాటి నుంచి క్లాసులో పిల్లలు చేసే అల్లరి చూస్తూ నిస్సహాయుడై పోయాడు. తనిప్పుడు ఇంచుమించుగా ఒంటరి.

రెండు మూడు పత్రికలు కథలు కావాలంటూ ''రిక్వెజిషన్'' పంపాయి రామ్మూర్తికి. కానీ తను రాసే మూడ్‌లో లేడు.

రోజూ మాత్రం ఏవో కవర్లు వస్తూనే ఉన్నాయ్.

కూతురు సంధ్య కథొకటి, కల్యాణి నవలొకటి ప్రచురణకు తీసుకున్నట్టు వచ్చిన లెటర్లు చూసి సంతోషించాడు.

ఈ గొడవల్లో పడి ఈ మధ్య కొడుకులు రచయితలు కాలేదన్న దిగులు కాస్త తగ్గింది.

అతని ప్రస్తుతాలోచన ఒక్కటే. ఎప్పుడు 'స్వీట్ సిక్స్‌టీ' పూర్తవుతుందా, ఈ బాదరబందీ తప్పుతుందా అని.

రోజులు భారంగా గర్భిణి తొమ్మిదవ మాసంలా సాగుతున్నాయి.

రామ్మూర్తి ఒకరోజు మామూలుగా పోస్టు చూడబోయాడు.

ఒక ప్రముఖ పత్రికనుంచో కవరు వచ్చింది. ఎప్పుడో పోస్టు చేసిన నవల ''రావణ రాజ్యం'' ప్రచురణ కంగీకరించారు.

గుండె గుబేలు మంటుంటే రైళ్ళు పరుగెత్తినట్టయింది.

ముఖం, ఒళ్ళు చెమటలో తడిసి ముద్దయిపోయాయి.

పూర్తిగా భయ మావరించింది. రామ్మూర్తిని.

రామ్మూర్తిలో ఒక అవగుణముంది. చుట్టూ పరిసరాలను మించి వూహించడు. జీవితంలో తన కెదురైన వాళ్ళను రచనల్లో కెక్కిస్తాడే తప్ప క్రియేటివిటీ చూపించడు. నిజానికి అతని భావాలు చాలా ఉన్నతమైనవే. కానీ పరిపూర్ణమైన కల్పనా చాతుర్య లోపం వల్ల అతను ఎదురు దెబ్బలు తినవలసొచ్చింది జీవితంలో. జీవితానుభవాలను ప్రజలకు చెప్పడమే రచయిత బాధ్యత కావచ్చు. కాని, దానికి కొంత కల్పనను జోడించాలి. అది కన్పించదు రామ్మూర్తి రచనల్లో. తను మోటార్ బైక్ కొంటే దాని గురించొక కథ, ఇల్లు కడితే దాన్ని గురించి మరోటి, అమ్మాయి ఇంటర్ ఫెయిలయితే దాని గురించింకోటి—ఇలా ఉంటాయి. అలానే నిత్యజీవితంలోని కొన్ని సంఘటనలకు అక్షర రూపం ఇస్తాడు కూడా. అయితే అటువంటప్పుడు పరిసరాలను గోప్యంగా ఉంచకుండా యథాతథంగా వర్ణించడం కొంతమందికి బాధాకరమవుతుంది. పరులగురించి రామ్మూర్తి రాసే కథల్లో కావాలనే హేళన చెయ్యడం జరుగుతుంది ఎవరికైనా సన్మానం జరిగిందనుకోండి, కొన్నాళ్ళకే రామ్మూర్తి కథ పడవచ్చు ఆ సన్మానాన్ని వెక్కిరిస్తూ. వాతావరణం మార్చి, కల్పన జోడించి లోపాలెత్తి చూపితే ఎవరికీ బాధ కలుగదు. కానీ, తెలిసిన వారెవరు చదివినా ఆ కథ ఎవ రున్నుద్దేశించిందో తెలిసి పోయేలా ఉంటుంది. మరి రామ్మూర్తి ఎదురు దెబ్బలు తినకేం జేస్తాడు?

కానీ ఎన్ని హర్డిల్స్ వచ్చినా కొందరి 'నేచర్' మాత్రం మారదు.

''రావణ రాజ్యం'' ప్రచురణకు స్వీకరిస్తారంటేనే భయంగా ఉంది.

చేతిలోని లెటరు చూస్తుంటే నోరు తడారిపోతోంది.

స్కూలు వాతావరణం గుప్పించినందుకే గుబులు గుయ్యిమంటే ఇక ఈ నవల...

ఈ నవల్లో వూళ్ళోని ఇద్దరు రాజకీయ నాయకుల్ని, ఒక వ్యాపార ప్రముఖుణ్ణి ఏకేశాడు. ఇంకేమైనా ఉందా వాళ్ళ కాగ్రహం వచ్చిందంటే!

తను వాళ్ళకు తెలుసు కాబట్టి ఆ నవల తను గురించేనని తెలుసుకుంటారు. లేకుంటే అందరు రాజకీయ నేతలూ ఒకటే కాబట్టి ఎవరూ పట్టించుకోరు. సీరియల్ మొదలైందంటే మాత్రం తనని గుర్తు పట్టేస్తారు.

ఎలా ఈ గండం గట్టెక్కేది?

ఆలోచనల్లో పడి చూడలేదు—మారుతి చాలా సేపట్నించి తచ్చాడుతున్నాడు అటే.

వారి
నూతన ప్రచురణలు



ఇంటింటా ఉపయోగపడే జ్ఞానజ్యోతి

వైజ్ఞానిక దృక్పథం మనలో లోపించడం చేత మనం ఎన్నో అశాస్త్రీయమైన సంగతుల్ని నమ్ముతూ, నిజాన్ని గ్రహించలేక చెడుని ప్రశ్నించే ధైర్యంలేక బ్రతుకుబాటనిండా పల్లేరుకాయల్ని పరుచుకుంటున్నాం.
అందుకే అశాస్త్రీయమైనభావాలను తొలగించి బ్రతుకుబాటలో విజ్ఞానజ్యోతిని వెలిగిస్తున్నారు మన డాక్టర్ సమరం.

ఆ కాంతి కిరణమే

# సైన్సు-సెక్సు

* పచ్చి తింటే చీము పడుతుందా? మధుమేహానికి గోధుమ అన్నమే మందా?
* పచ్చకామెర్లకు మజ్జిగ అన్నం మాత్రమే సరిపోతుందా?
* పథ్యం తీసుకున్ననాడు నిద్రపోకూడదా? రక్తపోటు వుంటే ఉప్పు వాడకూడదా?
* చర్మవ్యాధులకు పథ్యాలు అవసరమా? కాలిన శరీరం మీద చన్నీళ్ళు చల్లవచ్చా?
* బల్లి చచ్చిపడిన ఆహారం విషతుల్యమా? వంకాయ తింటే వాతం చేస్తుందా?
* కోడిగుడ్డు-పొట్లకాయ కూర విషతుల్యమా?
* నిమ్మరసం ఐస్‌ఫ్రూట్ జలుబు చేస్తాయా?
* పొంగు వస్తే మందులు వాడకూడదా? చంటిపిల్లలకు ఆముదం పట్టవచ్చా?
* చెవిపోటు పుట్టలో పాలుపోస్తే పోతుందా?
* కుక్క కాటుకు చెప్పు దెబ్బ మందా? పాముకాటునుంచి మంత్రాలు రక్షిస్తాయా?
* దెయ్యం పట్టటం-దేవుళ్ళు ఆవహించటం నిజమేనా?
* అమావాస్యకు, పౌర్ణమికి పిచ్చి ముదురుతుందా?
* దెబ్బలకు దెయ్యం జడుస్తుందా? చేతబడి నిజంగా చేయవచ్చా?
* అంగవైకల్యానికి గ్రహశాంతి కారణమా? తుమ్ములు అనర్థాన్ని కలిగిస్తాయా?
* వింత శిశు జననాలు కలియుగ మహాత్యాలా?
* రొమ్ముకురుపు, గవద బిళ్ళలు మంత్రాలకు లొంగుతాయా?
* వేసవిలో ఎండవేళ స్నానంచేస్తే వడదెబ్బ తగులుతుందా?
* వంట చేసేవారికి గుండె జబ్బు వస్తుందా? చంటిబిడ్డ జబ్బుకు చురకల వైద్యమా?
* మెడలో తాళ్ళువేస్తే కోరింత దగ్గు తగ్గుతుందా?
* క్షయ వ్యాధికి గుర్తు దగ్గు రావటమేనా?
* ఎక్కువ రక్తం వుంటేనే రక్తపోటు వస్తుందా?

ఇలాంటి ఆధారరహితమైన 92 సమస్యలను చర్చించి మెట్టవేదాంతాల గుట్టును బట్ట బయలుజేసి- రుజువుకాని ఆధారరహితమైన ఆచారాలను, నమ్మకాలను శాస్త్రీయ దృక్పథంతో ఛేదించి ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విజ్ఞాన భారతి సైన్సు-సెక్సు!

తెలుగులో వెలువడిన ఏకైక పుస్తకం

సైన్సు-సెక్సు రూ॥5-00

అన్ని బుక్‌స్టాల్స్‌లోనూ లభించును.
అడ్వాన్సు పంపిన వారికి V.P.P. లో పంపబడును.

నవభారత్ బుక్ హౌస్, విజయవాడ-520002

"ఏంరా?" ప్రశ్నించాడు.

"నాన్నా, నేనో కథ వ్రాశాను—కాస్త కరెక్టు చేసి పెడతారా?"

రామ్మూర్తి ఆనందానికి అవధుల్లేవు. తన కొడుకూ రచయితే!

"కూర్చోరా, నాన్నా, ఇలా రా" అంటూ కాగితా లందుకున్నాడు కొడుకు నుంచి. "'ఖర్మ'—ఇదేం టైటిల్రా?" మరోటేం దొరకలేదా అని కూసా అందామనుకున్నాడు. కానీ మొదట్లోనే నిరుత్సాహ పరచడం ఇష్టంలేక ఊరుకున్నాడు.

కథ పూర్తిగా చదివాడు.

"వెరీగుడ్! చాలా బావుందిరా" అని చిన్న చిన్న కరెక్షన్లు చేశాడు. 'ఖర్మ' అన్న టైటిల్ కొట్టేసి సాలోచనలగా 'పడగ నీడ' అని పెట్టి ఫెయిర్ చేసి పట్రమ్మన్నాడు.

"ఆ కథ బదులు నే నింకో కథ రాసివ్వడం మంచిది." కళ్ళలు బలంగా రుద్దుకుంటూ స్వగతంగా అనుకున్నారు మారుతి లోపలి కెళ్ళడం చూసి.

"రావణ రాజ్యం" గురించిన ఆలోచన్లు మళ్ళీ ముసురుకున్నాయి. ఆషామాషి కాదు రాజకీయ నాయకులతో. ఇంకేమైనా ఉందా వాళ్ళ కాగ్రహం వచ్చిందంటే. పత్రికలు వాళ్ళ నుంచి తప్పించు కోవడం కాదు. వీళ్ళ నుంచి తప్పించుకోవడమంటే? తన పేరు చూశారో తను గురించేనని పసి గట్టేస్తారు. తన కిక ఇంతే సంగతులు. ఎలా తప్పించుకోవడం? ఆలోచనలు అది కాదంటే ఇది, ఇది కాదంటే అది అని సాగుతున్నాయ్.

మారుతి వచ్చాడింతలో "ఇదోండి, ఫెయిర్ చేశా"నంటూ. రామ్మూర్తి మరోసారి చదివాడు.

"శివాలిక్! శివాలిక్కేమిట్రా." అడిగాడు.

"పెన్ నేమ్‌తో పంపుతున్నానండీ."

"ఏం?"

"ఇందులో మా లెక్చరర్ లైఫుంది కొంత. మళ్ళా తెలిస్తే..."

రామ్మూర్తికి ఒక్కసారే ఫ్లాష్ వెల్వెలిగింది. హుషారుగా అన్నాడు కొడుకుతో—

"నువ్వెళ్ళు — నే పోస్టు చేస్తాలే." మారుతి ఆనందంగా వెళ్ళిపోయాడు.

"నాకున్న ఎలుకలుడిని ఈ కథ వేయించేందు కుపయోగించుకున్నా. చూడు, నీ కెలాంటి పేరు తెప్పిస్తానో" అనుకుని లేచాడు. అతనికి పట్ట లేనంత సంతోషంగా ఉంది.

• • •

రెండ్నెల్ల తరవాత "రావణ రాజ్యం" నవల ప్రారంభమైంది వారపత్రికలో. రచయిత 'శివాలిక్'. పత్రిక వారు 'శివాలిక్' అనే యువ రచయితను పరిచయం చేయడానికి సంతోషిస్తున్నా మనీ, ఈ నవల ఇతని తొలి రచనని, యువకు లను ప్రోత్సహించడమే తమ ధ్యేయమన్నది మరో సారి బుజువు చేసుకో గలిగామనీ ప్రకటించారు.

'శివాలిక్' పత్రసందివమ్మా కుప్పలెప్పలుగా ఉత్తరాలు రావాలాయి మొదలుపెట్టాయి. *